# బంధనాల నుంచి ముక్తి అయ్యే యుక్తి- ఆత్మిక శక్తి...... 2-12-85

ముక్తి, జీవన్ముక్తి దాత శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన ఆత్మిక పిల్లల యొక్క ఆత్మికశక్తిని చూస్తున్నారు. ప్రతీ ఒక్క ఆత్మిక బిడ్డ ఆత్మిక తండ్రి ద్వారా ఆత్మికశక్తి యొక్క సంపూర్ణ అధికారాన్ని పిల్లల సంబంధంతో పొందే ఉన్నారు కానీ ప్రాప్తి స్వరూపంగా ఎంత వరకు అయ్యారు? అనేది చూస్తున్నారు. పిల్లలందరు ప్రతి రోజు స్వయాన్ని ఆత్మిక పిల్లలుగా భావించి ఆత్మిక తండ్రి ఇచ్చే ప్రియస్మృతులకు బదులు నోటి ద్వారా లేక మనస్సు ద్వారా ప్రియస్మృతులు లేక నమస్తే చెప్తున్నారు.బదులు ఇస్తున్నారు కదా! ఫిర్యాదు కూడా చేస్తున్నారు. దీని రహస్యం ఏమిటంటే రోజు ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలూ అంటూ ఆత్మికశక్తి యొక్క వాస్తవికస్వరూపాన్ని స్మృతి ఇప్పిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతయే - ఆత్మీయత. ఈ ఆత్మికశక్తి ద్వారా స్వయాన్ని మరియు సర్వులను పరివర్తన చేస్తున్నారు. ముఖ్య పునాదియే-ఆత్మికశక్తి. ఈ శక్తి ద్వారానే అనేకరకాల శారీరక బంధనాల నుంచి ముక్తి లభిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ఇప్పటివరకు కొన్ని సూక్ష్మబంధనాలు ఉన్నాయి ఈ బంధనాల నుంచి ముక్తి అవ్వాలి అని స్వయం కూడా అనుకుంటున్నారు కానీ ముక్తి అయ్యే యుక్తిని ప్రత్యక్షంలోకి తీసుకురావటం లేదు. కారణం ఏమిటి?ప్రతి కర్మలో ఆత్మిక శక్తిని ఉపయోగించడం రావటంలేదు. ఒకే సమయంలో సంకల్పం, మాట, కర్మ, మూడు వెనువెంట శక్తిశాలిగా చేసుకోవాలి. కానీ దేనిలో లూజ్‌గా (వదులుగా) అయిపోతున్నారు? సంకల్పాన్ని శక్తిశాలిగా చేసుకుంటుంటే మాటలో కొంచెం లూజ్ అయిపోతున్నారు, అప్పుడప్పుడు మాటను శక్తిశాలిగా చేసుకుంటే కర్మలో లూజ్ అయిపోతున్నారు కానీ, ఒకే సమయంలో ఈ మూడింటిని ఆత్మికంగా శక్తిశాలిగా చేసుకోవాలి ఇదే ముక్తి అయ్యే యుక్తి. ఎలా అయితే సృష్టి రచనలో స్థాపన, పాలన మరియు వినాశనం,ఈ మూడు అవసరమో అలాగే సర్వ సంబంధాల నుంచి ముక్తి అయ్యే యుక్తి - మనసా, వాచా, కర్మణా ఈ మూడు ఆత్మిక శక్తులు వెనువెంట ఉండాలి. అప్పుడప్పుడు మనస్సుని సంభాళించుకోవడంలో మాటలో లోపం వచ్చేస్తుంది, మరలా ఇలా ఆలోచించలేదు కానీ ఎందుకు ఇలా అయిపోతుందో తెలియదు అంటారు. మూడింటిపై పూర్తి ధ్యాస ఉండాలి. ఎందుకంటే ఈ మూడు సాధనాలే సంపన్న స్థితిని మరియు బాబాని ప్రత్యక్షం చేస్తాయి. ముక్తి పొందడానికి మూడింటిలో ఆత్మీయత అనుభవం అవ్వాలి. ఎవరైతే మూడింటిలో యుక్తీయుక్తంగా ఉంటారో వారే జీవన్ముక్తిని పొందుతారు. కనుక బాప్‌దాదా సూక్ష్మబంధనాలను చూస్తున్నారు. సూక్ష్మ బంధనాలలో కూడా విశేషంగా ఈ మూడింటికి సంబంధం ఉంది.

బంధనకు గుర్తు- బంధన ఆత్మలు సదా ఇతరులకు వశం అయ్యి ఉంటారు. బంధనాత్మలు స్వయం ఆంతరంగిక సంతోషాన్ని మరియు సుఖాన్ని అనుభవం చేసుకోలేరు. లౌకిక ప్రపంచంలో అల్పకాలిక సాధనాలు అల్పకాలిక సంతోషాన్ని లేక సుఖాన్ని అనుభవం చేయిస్తాయి కానీ వాటి ద్వారా ఆంతరంగిక, అవినాశి సుఖం అనుభవం అవ్వదు. అలాగే సూక్ష్మ బంధనాలో బంధింపబడిన ఆత్మ ఈ బ్రాహ్మణ జీవితంలో కూడా కొద్ది సమయం కొరకు సేవా సాధనాల ఆధారంగా, సంఘటన శక్తి యొక్క సాధన ఆధారంగా, ఏదోక ప్రాప్తి యొక్క సాధన ఆధారంగా, శ్రేష్టసాంగత్యం యొక్క సాధన ఆధారంగా ఇలా ఈ సాధనాల ఆధారంగా నడుస్తుంది. ఎప్పటివరకు సాధనాలు


Created by Universal Document Converter

ఉన్నాయో అప్పటి వరకు సంతోషం మరియు సుఖాన్ని అనుభవం చేసుకుంటుంది కానీ సాధనాలు సమాప్తి అయిపోతే సంతోషం కూడా సమాప్తి అయిపోతుంది. సదా ఏకీరసంగా ఉండటం లేదు. అప్పుడప్పుడు సంతోషంలో ఇటువంటి ఆత్మలు ఎవరూ లేరు అనే విధంగా నాట్యం చేస్తారు. కానీ, మరలా ఆగిపోతే చిన్న రాయి వంటి పరిస్థితిని కూడా పెద్ద పర్వతంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే వాస్తవిక శక్తి లేని కారణంగా సాధనాల ఆధారంగా సంతోషంలో నాట్యం చేస్తున్నారు. సాధనాలు తొలగిపోతే ఎక్కడ నాట్యం చేస్తారు? అందువలన అంతరంగిక ఆత్మిక శక్తి మూడు రూపాలలో సదా వెనువెంట ఉండాలి. ముఖ్య బంధన-మనసా సంకల్పాలను అదుపు చేసుకునే శక్తి లేదు. స్వయం సంకల్పాలకు వశం అయిపోయిన కారణంగానే ఇతరులకు వశం అయిపోతున్నారు. ఎవరైతే స్వయం సంకల్పాల యొక్క బంధనలో ఉంటారో వారు చాలా సమయం దానిలోనే నిమగ్నం అయి ఉంటారు.మీరు అంటారు కదా, గాలిలో మేడలు కడుతున్నారు అని. మేడ కడుతున్నారు మరియు కూలగొట్టుకుంటున్నారు. చాలా పెద్ద గోడలతో మంచిగా నిలబెడుతున్నారు అందువలనే వాటిని గాలి మేడలు అని అంటారు. ఎలా అయితే భక్తిలో దేవతా విగ్రహాలకు పూజ చేసి, అలంకరించి మరలా వాటిని నీటిలో ముంచేస్తారు కదా! అలాగే సంకల్పాల బంధనలో బంధించబడిన ఆత్మ కొంచెం తయారు చేసుకుంటుంది మరలా కొంచెం పోగొట్టుకుంటుంది ఇలా స్వయం ఈ వ్యర్థ కార్యంతో అలసిపోతుంది. బలహీనంగా కూడా అయిపోతుంది. మరియు అప్పుడప్పుడు అభిమానంలోకి వచ్చి తన పొరపాటుని ఇతరులపై పెట్టేస్తుంది.తర్వాత కొంచెం సమయం అయిపోయిన తరువాత నేను సరిగా చేయలేదు అని లోపల అర్థం చేసుకుంటుంది. కానీ అభిమానంతో ఇతరులకు వశం అయిపోయిన కారణంగా తనని తాను రక్షించుకోవడానికి ఇతరులనే దోషిగా ఆలోచిస్తుంది. అన్నింటికంటే కఠినమైన బంధన - ఈ మనసా బంధన. వారి బుద్ధికి తాళం వేసేస్తుంది అందువలన వారికి ఎంత అర్థం చేయించటానికి ప్రయత్నం చేసినా కానీ అర్థం కాదు. మనసా బంధనకి విశేష గుర్తు-అనుభూతి శక్తి సమాప్తి అయిపోతుంది. అందువలన ఈ సూక్ష్మ బంధనని సమాప్తి చేసుకోకుండా ఆంతరిక సంతోషాన్ని మరియు సదాకాలికంగా అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేసుకోలేరు.

సంగమయుగం యొక్క విశేషతయే అతీంద్రియ సుఖంలో ఊగటం. సదా సంతోషంలో నాట్యం చేయటం. సంగమయుగీ అయ్యి ఈ విశేషత అనుభవం చేసుకోకపోతే ఏమంటారు? అందువలన ఏ రకమైన సంకల్పాల బంధనలో లేను కదా! అని స్వమాన్ని పరిశీలించుకోండి. వ్యర్థ సంకల్పాల బంధన. ఈర్ష్య, ద్వేషం యొక్క సంకల్పాలు,ఇలా ఏ రకమైన సంకల్పాలు ఉన్నా ఇవి కూడా మనసా బంధనకు గుర్తు. కనుక ఈ రోజు బాప్‌దాదా బంధనాలను చూస్తున్నారు మరియు ఎన్ని ఆత్మలు ముక్తి అయ్యారు అనేది కూడా చూస్తున్నారు.

పెద్ద పెద్ద త్రాళ్ళు అయితే తెగిపోయాయి కానీ ఇప్పుడు లోతైన చిన్న దారపు పోగులు ఉండిపోయాయి. అది సన్నని దారమే కానీ బంధనలో బంధించటంలో తెలివైనది. మేము బంధనలో బంధించబడి ఉన్నాము అని కూడా తెలియడం లేదు. ఎందుకంటే ఈ బంధన అల్పకాలిక నషాని కూడా ఎక్కిస్తుంది. ఎలా అయితే వినాశీ నషాలో (త్రాగినవారు) ఉన్నవారు ఎప్పుడు కూడా స్వయాన్ని నీచంగా భావించరు. వారు ఉండేది మురికి కాలవలో, కానీ మహల్‌లో ఉన్నామని అనుకుంటారు. వారు ఉండేది ఖాళీ చేతులతో కానీ స్వయాన్ని రాజుగా అనుకుంటారు అలాగే

Created by Universal Document Converter

ఈ నషాలో ఉన్న ఆత్మలు కూడా స్వయాన్ని ఎప్పుడు అసత్యంగా భావించరు. సదా స్వయాన్ని సత్యంగా సిద్ధి చేసుకుంటారు మరియు ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, ఇలా నడవాల్సిందే అనే సోమరితనాన్ని కూడా చూపిస్తారు. అందువలన ఈ రోజు కేవలం మనసా బంధన గురించి చెప్పాను. తర్వాత మరోసారి వాచా మరియు కర్మణా బంధన గురించి కూడా చెప్తాను. అర్థమైందా!

– ఆత్మిక శక్తి ద్వారా ముక్తి పొందుతూ ముందుకు నడవండి. సంగమయుగంలో జీవన్ముక్తి యొక్క అనుభవం చేసుకోవటమే భవిష్యత్తులో జీవన్ముక్తిని పొందటం. గోల్డెన్ జూబ్లీని కేవలం జరుపుకుంటారా లేక జీవన్ముక్తిని పొందుతారా! తయారవ్వటమే జరుపుకోవటం. ప్రపంచం వారు కేవలం జరుపుకుంటున్నారు కానీ మీరు ఇక్కడ తయారవుతున్నారు. ఇప్పుడు మీరు త్వర, త్వరగా తయారైపోతే మీ ముక్తి ద్వారా అందరు ముక్తి అయిపోతారు. వైజ్ఞానికులు కూడా స్వయం వారు తయారు చేసిన సాధనాల యొక్క బంధనలో బంధింపబడి పోయారు. అధికారులను చూడండి, వారు ఆ బంధనాల నుండి రక్షించుకోవాలి అని అనుకుంటున్నారు కానీ ఆ బంధనలో బంధింపబడిపోయారు. ఆలోచిస్తున్నప్పటికి చేయలేకపోతున్నారు ఎందుకంటే బంధించబడి పోయారు కదా! సర్వాత్మలను రకరకాల బంధనాల నుంచి ముక్తి చేసే మీరు స్వయం ముక్తి అయ్యి అందరిని ముక్తి చేయండి. అందరూ ముక్తి కావాలి,ముక్తి కావాలి అంటూ అరుస్తున్నారు. కొంత మంది బీదతనం నుండి ముక్తి కావాలి అని కోరుకుంటున్నారు, కొంత మంది కుటుంబం నుంచి ముక్తి కోరుకుంటున్నార్తు, కానీ అందరి మాట ఒకటే, ముక్తి కావాలి అని. కనుక ఇప్పుడు ముక్తి దాత అయ్యి అందరికి ముక్తి మార్గం చెప్పండి లేక ముక్తి యొక్క వారసత్వం ఇవ్వండి. అందరి మాట అయితే వినిపిస్తుంది కదా! ఇది బాబా పని, మా పని కాదు అని అనుకోవటం లేదు కదా! ప్రాప్తి మీరే పొందాలి కానీ బాబా పొందరు కదా! ప్రజలు మరియు భక్తులు కూడా మీకే కావాలి. బాబాకి అవసరం లేదు. ఎవరైతే మీకు భక్తులుగా అవుతారో వారు స్వతహాగానే బాబాకి భక్తులుగా అవుతారు. ఎందుకంటే ద్వాపర యుగంలో మీరే మొదటి భక్తులుగా అవుతారు. మొదట బాబా యొక్క పూజయే ప్రారంభం చేస్తారు. కనుక మిమ్మల్ని ఇప్పుడు అందరు అనుసరిస్తున్నారు. అందువలన ఇప్పుడు ఏం చేయాలి? పిలుపు వినండి మరియు ముక్తి దాత అవ్వండి.

సదా ఆత్మిశక్తి యొక్క యుక్తి ద్వారా ముక్తి పొందే ఆత్మలకు, సదా స్వయాన్ని సూక్ష్మ బంధనాలతో ముక్తి చేసుకుని ముక్తి దాత అయ్యేవారికి, సదా స్వయం ఆంతరంగిక సంతోషం మరియు అతీంద్రియ సుఖం యొక్క అనుభూతితో చాలా,చాలా ముందుకి వెళ్ళే ఆత్మలకు, సదా సర్వులను ముక్తి ఆత్మగా చేసే శుభభావన పెట్టుకునే ఆత్మికశక్తి కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే!


Created by Universal Document Converter